రేషన్ నో స్టాక్..!



- గడువు ముగిసినా అందని బియ్యం
- స్టాక్ రావడం లేదంటున్న డీలర్లు
- పోర్టబిలిటీ సిస్టంతోనే ఇబ్బందులు
- చౌకధరల దుకాణాలకు సకాలంలో పంపిణీకాని వైనం
- అసలు కార్డుల దారులకు సరుకు ఇవ్వలేని పరిస్థితి

మంచిర్యాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పరంగా రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం 18 రోజులు గడుస్తున్నా ఇంతవరకు లబ్ధిదారు లకు అందలేదు. ప్రతీనెల 1నుంచి 15వతేదీ లోపు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. ఇందు కోసం జిల్లాలోని ఎంఎల్‌ఎస్ (మండలలెవల్‌స్టాకిస్ట్) పాయింట్ల నుంచి ప్రతీ నెల 25వ తేదీలోపు బియ్యం రేషన్ షాపులకు చేరాల్సి ఉంటుంది. ఎంఎల్‌ఎస్ పాయింట్లలో స్టాక్‌లేని కారణంగా అక్టోబరు కోటా విడుదల కాలేదు. ప్రత్యామ్నాయంగా సివిల్ సప్లై అధికారులు పొరుగు జిల్లాల నుంచి తెప్పించే ప్రయత్నం చేస్తున్నా...స్టాక్ పూర్తి స్థాయిలో రావడం లేదు. దీంతో ఎంఎల్‌ఎస్ పాయింట్లు ఖాళీగా దర్శనమిస్తుండగా, రేషన్ షాపుల చుట్టూ లబ్ధిదారులు ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

అరకొరగా పంపిణీ...

స్టేజ్-1 కాంట్రాక్టర్ నుంచే స్టాక్ విడుదల కాకపోవడంతో ఇతర జిల్లాల నుంచి తెప్పించిన బియ్యాన్ని షాపుల వారీగా అరకొరగా పంపిణీ చేస్తున్నారు. దీంతో బి య్యం కొందరికే అందుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, కోటపల్లి, లక్షెట్టిపేటలో ఎంఎల్‌ఎస్ పాయింట్లు ఉన్నాయి. వాటి పరిధిలో మొత్తం 423 చౌకధరల దుకా ణాలు ఉన్నాయి. జిల్లాలో 2 లక్షల పై చిలుకు రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెల సగటున ఒక్కో షాపులో 150 నుంచి 200 క్వింటాళ్ల బియ్యం పంపిణీ జరగాల్సి ఉంది. అక్టోబరు కోటాకు సంబంధించి చాలా మంది లబ్ధిదారులకు బియ్యం అందకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.

మిల్లుల నుంచే సరఫరా లేదా...?

రైస్ మిల్లుల నుంచే బియ్యం సరఫరా లేని కారణంగా పేదలకు రేషన్ సరుకు అందడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన వరి ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులు సీఎంఆర్ (కస్ట మ్ మిల్లింగ్ రైస్) కోసం మిల్లులకు తరలిస్తారు. మిల్లింగ్ తరువాత బియ్యం నేరుగా స్టేజ్-1 కాంట్రా క్టర్‌కు అందుతుంది. అక్కడి నుంచి ఎంఎల్‌ఎస్ పాయింట్లకు చేరిన తరువాత స్టేజ్-2 కాంట్రాక్టర్ ద్వారా చౌక ధరల దుకాణాలకు చేరుతుంది. అయితే సీఎంఆర్ కోసం తీసుకున్న ధాన్యాన్ని కొందరు మిల్లర్లు సకా లంలో బియ్యంగా మార్చకపోవడంతోపాటు బయట మార్కెట్లో అమ్ముకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో మిల్లుల్లో ధాన్యం నిల్వలు లేక స్టేజ్-1 కాంట్రాక్టర్‌కు బియ్యం సరఫరా నిలిచిపోయినట్లు ప్రచారం జరుగు తోంది. ఈ కారణంగా జిల్లాలో రేషన్‌బియ్యం స్టాక్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. మిల్లర్లు స కాలంలో సీఎంఆర్ ఇచ్చి ఉంటే..

(తరువాయి 7లో)

బంద్‌కు సంపూర్ణ మద్దతు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నేడు జరగబోయే రాష్ట్ర బంద్‌కు తమసంపూర్ణ మద్దతు తెలియజేస్తు న్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాయలంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీలో భాగంగా తప్పుల తడకగా సర్వే చేసి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. బీసీలకు నిజమైన రిజర్వేషన్‌లు ఇచ్చి ఆదుకోవాలనే సోయి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి జాగృతికి చెందిన వ్యక్తి ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత కోర్టుకు వెళ్లి ఎన్నికలను ఆపడం వెనక రేవం త్‌రెడ్డి కుట్ర ఉందన్నారు. బంద్‌కు అన్నివర్గాల ప్రజలు సహకరించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, నాయకులు కృష్ణ మూర్తి, రమేష్, మల్లికార్జున్, ముకేష్‌గౌడ్, రాకేష్, వెంకన్న, రాజ్‌కుమార్, రమేష్, చక్రవర్తి, వెంకటేశ్వర్లు, చిరంజీవి, నరేదర్ పాల్గొన్నారు.

- శనివారం రాష్ట్ర బంద్‌లో భాగంగా ఆర్టీసీ బందుకు సహకరించాలని కోరుతూ శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులు మంచిర్యాల ఆర్టీసీ డిప్యూటి మేనే జర్‌కు రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



గంగిపెల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

జైపూర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గంగిపెల్లి, శెట్‌పల్లి గ్రామాల్లో జరుగుతున్న పనులను ఎంపీడీవో సత్యనారాయణ, హౌజింగ్ ఏఈ కాంక్షతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బేస్‌మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేస్తామన్నారు. నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వేలాల గ్రామం లోని ఇసుక రీచ్‌ను పరిశీలించి నిబంధనల ప్రకారం ఇసుకను తీయా లని, ఇందిరమ్మ ఇళ్లకు, అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు ఉంటాయన్నారు.

బీసీ బంద్‌కు సహకరించాలి



డిప్యూటీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘాల నాయకులు

మంచిర్యాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల కోసం ఈ నెల 18న తలపెట్టిన 'బీసీబంద్'కు సహకరించాలని కోరుతూ మంచిర్యాల ఆర్టీసీ డిపో డిప్యూటీ మేనేజర్‌కు శుక్రవారం బీసీ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న బంద్‌కు అన్ని వర్గాలు, సంఘాలు మద్దతునిస్తున్నందున ఆర్టీసీ కూడా బస్సులను నిలిపి వేయడం ద్వారా బంద్‌కు సహకరించాలని కోరారు.

నేటి బీసీ బంద్‌కు ట్రస్మా మద్దతు

నస్పూర్, అక్టోంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా 18వ తేదిన బీసీ జేఏసీ ప్రకటించిన బందుకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మల్లెత్తుల రాజేంద్ర పాణి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తెలిపారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించామ న్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయంగా అన్ని రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, అసోసియేట్ ప్రసిడెంట్ ఉపేందర్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, నస్పూ ర్ అధ్యక్షుడు మైదం రామకృష్ణ, నాయకులు జుల్ఫికర్, తిరుపతి, మానస పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొమ్మెర 33కేవీ లైన్, సబ్ స్టేషన్‌లో మరమ్మతులు, చెట్ల కొమ్మల తొల గింపులో భాగంగా శనివారం విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొమ్మెర, ఆస్నాద, పొక్కూరు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కలె క్టరేట్ భవన సమావేశ మందిరంలో అధికారులు, రైసుమిల్లర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను సమర్థవం తంగా నిర్వహించారు. జిల్లాలో 1,57,642 ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 2,58,970మెట్రిక్ టన్నులధాన్యం దిగుబడి అంచనా వేశామని, 2,32,743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్నారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయవద్దని, అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్‌లు, తేమ శాతం యంత్రాలు సమ కూర్చామన్నారు. కొనుగోలు వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఏఈవోలు ధృవీకరించిన ధా న్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర ఉంటుందన్నా రు. జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహిం చాలన్నారు. అనంతరం హార్వెస్టర్‌పై వ్యవసాయాధికారులతో సమా వేశం నిర్వహించారు. హార్వెస్టర్ వినియోగం సమయంలో ఆర్‌పీఎం 18-20 ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,ఆర్డీవో శ్రీనివా సరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతి, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, జిల్లా సహకార అధికారి బిక్కు, డీసీఎంఎస్ మేనేజర్ ప్రమోద్, డీఆర్‌డీవో కిషన్, డీపీఎంలు సారయ్య, స్వర్ణలత, ఏపీడీ అంజయ్య పాల్గొన్నారు.

ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- గుస్సాడి దర్బార్‌లో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి



డప్పుచప్పులతో ఆల యానికి వస్తున్న ఆదివాసి గిరిజనులు

దండేపల్లి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోం దని రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాకతిరుపతి అన్నారు. మండలంలోని గుడిరేవులో పద్మల్‌పూరీ కాకో ఆలయంలో శుక్రవారం నిర్వహించిన గుస్సాడి దర్బార్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ముందుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలి కారు. వారు మాట్లాడుతూ ఆదివాసీ సంప్రదాయలకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోమురం హన్మంత్ పటేల్, ఆలయనిర్వహణ కమిటీ చైర్మన్ ఆత్రం జలపతి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కు డిమేత సోము, గిరిజన నాయకులు జంగు, గోపి, లింగారావు, శ్రీనివాస్, కాంత రావు, తిరుపతి, సంతోష్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన దండారీ సంబరాలు

దండారీ ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద గుస్సాడీ నృత్యాలు చేస్తూ దండారీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. నియమ నిష్ఠలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద రక్యారకాల పిండిపదార్ధలు తయారు చేసి కోళ్లలను, మేకలను అమ్మవారికి బలిఇచ్చి కుటుంబ సమేతంగా సంహ ప్తకి విందు భోజనం గిరిజనులు ఆరగించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదానం వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



గుడిరేవు గుస్సాడి దర్బార్‌లో ప్రసంగిస్తున్న గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి

సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి



అధికారులతో మాట్లాడుతున్న సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ

జైపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీలో సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్టీపీపీ జీఎం నరసింహారావుతో కలిసి మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించారు. ప్లాంట్ ఆవరణలో ఎక్కడె క్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారని అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీసీకెమెరాల ద్వారా నేరస్తులను, దొంగతనాలు చేసే వారిని గుర్తించవచ్చున్నారు. విధి నిర్వహణలో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భద్రత పరంగా ఏమైనా సమస్యలుంటే ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేశారు. మూడో యూనిట్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, సామాగ్రి లోడింగ్ అన్‌లోడింగ్‌ను సెక్యూరిటీ సిబ్బంది పరిశీలిస్తూ ఉండాలన్నారు. మరికొన్ని సెక్యూరిటీ పోస్టులను అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్టీపీపీ అధికారులు మదన్ మోహన్, సురేష్ జఖాహర్, వెంకటయ్య, మోహన్‌సింగ్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న కరస్పాండెంట్



అవార్డు అందుకుంటున్న బొమ్మ జగన్మోహన్‌రెడ్డి

చెన్నూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపేట గ్రామంలోని వాగ్దేవి పాఠశాల కరెస్పాండెంట్ బొమ్మ జగన్మో హన్‌రెడ్డి అబ్దుల్‌కలాం అవార్డును అందుకున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అభివృద్ధికి దూరంగా గిరిజన గ్రామాలు

- మండలానికి రావాలంటే జిల్లా కేంద్రం దాటాల్సిందే
- కొత్త మండలాలతో పెరిగిన దూరభారం

7

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

● అనిల్‌కుమార్, పెంచికలపేట ఎస్సై



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎస్సై: శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. తరుచూ వాహనాల తనిఖీ చేపడుతూ అక్రమ వ్యాపారాలు కొనసాగకుండా చూస్తున్నాం. రాత్రి సమయంలో చోరీలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా గస్తీ పెంచాం.

ఆంధ్రజ్యోతి: గతంతో పోల్చుకుంటే నేరాల సంఖ్య తగ్గిందా?

ఎస్సై: గతంతో పోలిస్తే నేరాల సంఖ్య తగ్గింది. నేరం చేస్తే పోలీసులు పట్టుకుంటారనే విషయం అవగాహన కలిగింది.

ఆంధ్రజ్యోతి: గుడుంబా, మత్తు పదార్థాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: గుడుంబా, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్లే తలెత్తే అనార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. గుడుంబా తయారీదారులపై కేసులు నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డు నిబంధనలు పాటించేలా వాహనదారులకు సూచనలు చేస్తున్నారా?

ఎస్సై: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. మద్య సేవించి వాహనాలు నడపకూడదని చెబుతున్నాం. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పిస్తున్నాం. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించినా అతివేగంతో ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగినా నూతన చట్టం ప్రకారం జరిమానాతో పాటు కేసు నమోదు చేస్తున్నాం.

- పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి)



నిఘా నిర్వీర్యం

● పని చేయని సీసీ కెమెరాలు
● పట్టించుకోని అధికారులు

సిర్పూర్(టి), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో శాంతిభద్రతల పరక్షణక్ష సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. నేరాలు జరిగిన కొద్ది గంటల్లోనే సీసీ కెమెరాల సహాయంతో ఎన్నో కేసులు చేదించి సంఘటనలు ఉన్నాయి. ఒక్క సీసీ కెమెరా పది మంది పోలీసులకు సమానమని పోలీసు అధికారులు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. కానీ ఈ మద్య కాలంలో సిర్పూర్(టి) మండల కేంద్రంలో పలు ప్రధాన వీధుల్లో అమర్చిన సీసీ కెమెరాలు సాంకేతిక కారణాల ద్వారా పని చేయడం లేదని తెలుస్తోంది. దీని నిర్వహణ ప్రక్రియను వ్యాపారులు, పోలీసు అధికారు లు ఎవరు పట్టించుకోక పోవడంతో నిఘా నిద్ర పోతుందన్న చందంగా మారిందని చెబుతున్నారు.

జిల్లాలోని చాలా చోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పర్యవేక్షణ లేక పోవ డంతో పని చేయడం లేదని చెబుతున్నారు. సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీలో 14 వార్డులు, అంతర్ రాష్ట్ర ప్రధాన రహదారి కూడళ్ల వద్ద ఒకటి రెండు ఉండడం, మిగితా చోట్ల అసలే లేక పోవడంతో ఆ ప్రాంతాల్లో సంఘటనలు జరిగినప్పుడు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పలు సందర్భాల్లో ఏమైనా భారీ సంఘటనలు జరిగినట్లయితే ఇటు పోలీసులు, మరో వైపు ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతుందని సామాన్య ప్రజలు భావి స్తున్నారు. గతంలో సిర్పూర్ (టి) మండల కేంద్రంలో అనేక సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగినా పోలీసులకు కేసులు ఛేదించడం ఇబ్బందిగా మారింది. పోలీసు అధికారులు ప్రజలు, వాప్యారుల సహకారంతో మండల కేంద్రంలో అవసరం ఉన్న చోట సీసీ కెరమెరాలు ఏర్పాటు చేసి పని చేసేలా మరమ్మతులు చేయిం చాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సిర్పూర్(టి)లో పని చేయని సీసీ కెమెరాలు

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి



సీహెచ్ సురేష్, ఎస్సై, సిర్పూర్(టి)

అవసరం ఉన్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు, వ్యాపార సముదాయం వారు పోలీసులకు సహకరించాలి. ప్రస్తుతం పలు కూడళ్ల వద్ద అమర్చిన సీసీ కెమెరాలు సక్రమంగా పని చేయడం లేదన్నది వాస్తవ మే. వాటి మరమ్మతుకు కృషి చేస్తాం. అవసరం ఉన్న చోట ప్రజల సహకారంతో కొత్తవి ఏర్పాటు చేస్తాం.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి



కార్యాలయం ఎదుట బైఠాయించిన కార్మికులు

కాగజ్‌నగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయాన్ని కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం ముట్టడించారు. తమకు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ తమకు జీతాలు ఇప్పటికీ మూడు నెలల నుంచి రావడం లేదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిలు కూడా కట్టలేదన్నారు. విధులు నిర్వహించేందుకు కమిషనర్ సిబ్బంది కార్యాలయానికి వెళుతుండగా అడ్డుకున్నారు. చివరకు పక్కనే ఉన్న షెడ్డులో రెండు గంటల పాటు కమిషనర్ కూర్చున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజేందర్ మాట్లాడుతూ పండుగ అడ్వాన్సు కింద రూ. ఐతు వేలు త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డేవిడ్

ఆసిఫాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, ఏఈవోలు, పీఏసీఎస్ కార్యదర్శులు, ఐకేపీ ఏపీఎంలు, సీసీలు, వీఓఏలతో నిర్వహించిన అవగాహన కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. జిల్లాలో సుమారు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. దాదాపు 30 వేల టన్నుల ధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 24 తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 40 కేంద్రాలు ప్రారంభించనున్నామని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధరగా నిర్ణయించారని అన్నారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించడం జరుగు తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా వ్యవసాయాధి కారులు రైతు లకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిపై కేసు

లింగాపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): భార్యపై కోపంతో ఆమె తల్లి ఇంటికి నిప్పు పెట్టిన నిందితుడిపై శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై గంగన్న తెలిపారు. మండలంలోని ఎల్లాపటార్ గ్రామంలో గురువారం భార్యను కాపురానికి పంపడం లేదనే కోపంతో జైనూర్ మండలానికి చెందిన ముజా యిజ్ బేగ్ గురువారం అత్త ఇంటికి గ్యాస్ లీక్ చేసి నిప్పంటించాడని చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

లింగాపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లాపటార్ గ్రామంలో ఇల్లు కాలిపోయిన కుటుంబానికి శుక్రవారం ఆర్ఐ ప్రదీప్‌కూమార్ నిత్యావసర సరుకులు అందజేశారు. కుటుంబీకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది గ్రామస్థులు ఉన్నారు.

108లో ప్రసవం

చెన్నూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శివలింగాపూర్ గ్రామం వద్ద శుక్రవారం కోటపల్లి మండలం ఎడగట్ట గ్రామానికి చెందిన గొలుసుల భారతి 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. భారతికి పురిటి నొప్పులు రావడంతో భర్త గణేష్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించాడు. అంబులెన్స్‌లో చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా శివలింగాపూర్‌కు రాగానే నొప్పులు అధికం కావడంతో వైద్యుల సూచన మేరకు 108 సిబ్బంది సుఖ ప్రసవం చేయడంతో మగ బిడ్డకు జన్మించింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది ఈఎంటీ పోచన్న, పైలెట్‌కు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): పురిటినొప్పులతో బాధపడుతున్న ఇద్దరు మహిళలను 108 అంబులెన్స్‌లో ఆసుప్రతికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ప్రసవించారు. ఈఎంటీ ప్రవీణ్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని ఘాట్‌జనగాంకు చెందిన రేణుక, కేడేగాంకు చెందిన మారుబాయిలు శుక్రవారం పురిటి నొప్పులతో ఆధపడుతుండగా 108కు సమాచారం అందించారు. వాంకిడికి చెందిన అంబులెన్స్‌తో పాటు ఆసిఫాబాద్‌కు చెందిన మరో అంబులెన్స్ ఒకటి ఘాట్‌జన్‌గాంకు, మరోకటి కేడేగాంకు చేరుకొని పురిటినొప్పులతో బాధపడుతున్న ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ఇద్దరు 108 అంబులెన్స్‌లోనే ప్రసవించారు. తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ శంకర్, పైలట్ నాగరాజు, వలాస్‌లు తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న 108 జిల్లా మేనేజర్

దహెగాం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని పీహెచ్‌సీలో శుక్ర వారం గుండె పోటు వచ్చినప్పుడు ఏ విధంగా సీపీఆర్ చేయాలో 108 సిబ్బందితో పాటు ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. సీపీఆర్ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని అని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ నరేష్‌యాదవ్, మెడికల్ టెక్నీషియన్ సుధాకర్, పైలెట్ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): సీపీఆర్ చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చని 108 జిల్లా మేనేజర్ నరేష్ యాదవ్ అన్నారు. మండలంలోని బాబాపూర్, రవీంద్రనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ టీం గుండె పోటు వచ్చినప్పుడు ఏ విధంగా సీపీఆర్ చేయాలో హాస్పటల్ స్టాఫ్, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హాస్పిటల్ స్టాఫ్‌కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, సిబ్బంది సాగర్, శ్రీనివాస్, పైలెట్ సునీల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు, అటెండర్లకుకు హఠాత్తుగా హృదయం ఆగిపోవడం లాంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ప్రాణరక్షణలో ఎంతో కీలకమో వివరించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా

తిర్యాణి/చింతలమానేపల్లి/జైనూర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): తిర్యాణి మండలం మాణిక్యాపూర్ గ్రామంలో శుక్రవారం పశువైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా 212 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. చింతలమానేపల్లి మండలం ఆడెపల్లిలో పశువైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంల సిబ్బంది కేశవ్, రాజన్న, స్రవంతి, దక్షణమూర్తి, రైతులు పాల్గొన్నారు. జైనూర్, మండలంలోని గూడామామడలో ఇన్‌చార్జి పశు వైద్యాధికారి మురళి కృష్ణ అధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ సికిందర్ ఇంటింటికి తిరిగి రైతులకు పశువులకు టీకాలు వేయించాలని అవగాహన కల్పించారు. గ్రామంలో 420 పశువులకు టీకా వేశారు. కార్యక్మంలో గోపాల మిత్రలు మంగీలాల్, సూర్యకాంత్ ప్రకాష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకుని జన్కాపూర్ రైతు వేదికలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ బి వెంకటి, లీగల్ ఏఐడీ డిస్టెన్స్ కౌన్సిల్, పారాలీగల్ వలంటీర్, రైతులు, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన దండారి సంబరాలు



పవర్‌గూడలో నృత్యం చేస్తున్న ఆదివాసీలు

జైనూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మారుమూల గ్రామాల్లో దండారి సంబరాలు జోరందుకున్నాయి. గిరిజన గ్రామాల్లో ఎక్కడ చూసిన ఆదివాసులు నూతన వస్త్రాలు ధరించి గుస్సాడీలతో కలసి చేస్తున్న నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆదివాసులు సాంప్రదాయబద్ధగా ప్రత్యేక పూజలు చేసి ఆటల పాటలతో సంగీతం, డప్పులు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తున్నారు. ఆదేవిధంగా స్నేహ భావం, కలివిడి తత్వంతో దండారిలు ఒక గ్రామం నుంచొ మరొక గ్రామానికి రాకపోకలు చేస్తు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా దండారిలకు గ్రామస్థులు గౌరవంగా వారికి ఆతిథ్యమిస్తున్నారు. మండలంలోని జామ్ని గ్రామానికి చెందిన దండారి బృందం పవర్ గూడకు తరలి వచ్చింది. రాత్రంతా ఆటల పాటలతో వారు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్థులు అనక రాంజీ, అనక హన్మంతు, తోడ్సం గంగారాం, తోడ్సం రాజేందర్, తోడ్సం జంగు, ఉయిక శ్రీనివాస్, ఉయిక జ్ఞానేశ్వర్, అనక రాంశాశావ్, మడావి హన్మంతు, కనక భీంరావ్, ఆత్రం బళిరాం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఉషేగాంలో శుక్రవారం దండారి ఉత్సవాల్లో భాగంగా ఆదివాసీలు దేవతకు సాంప్రదాయం ప్రకారం పెద్దలు, పిల్లలు కను బొమ్మ, తల వెంట్రుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం లో దండారి సబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కుంర భగ్వంత్‌రావ్, మాజీ సర్పంచ్ ఉయిక రమాకాంత్, ఎస్సీఈఆర్పీ ఉయిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో శుక్రవారం దండారి సంబరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకుంటారు. శుక్కవారం మండల కేంద్రంలో మాజీ జడ్‌పీటీసీ లక్యానాయక్, తదితర మండల నాయకులు దండారిలను సందర్శించారు. ఘుసాడిలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ గంగు, మహదు, మేస్రం మాదిపటేల్, పూర్కప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

నేడు దీపావళి బోనస్ అందజేత

సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

శ్రీరాంపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు శనివారం దీపావళి బోనస్(పీఎల్ఆర్) అందనుంది. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 190/240 మస్టర్లు పూర్తి చేసుకున్న ఒక్కో కార్మికుడికి రూ.1,03,000లు బ్యాంకుల్లో జమచేయనున్నారు. గత నెల 25వ తేదీన నిర్వహించిన సమావేశంలో ఈ మొత్తాన్ని నిర్ణయించారు.

కార్పొరేట్ జీఎంకు సన్మానం

శ్రీరాంపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాను సందర్శించిన కార్పొరేట్ జీఎం(మానవ వనరులు) వెంకటరమణారెడ్డిని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జరిగిన సన్మానంలో శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటరమణారెడ్డి ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందబోతున్నారన్నారు. ఆయన సింగరేణి సంస్థలో మానవ వనరుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స, ఏరియా ఇంజనీర్ రమణారావు, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మీ, క్వాలిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఈ(పర్చేజ్) చంద్రశేఖర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, లా అధికారి ప్రబంధిత తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో మానవ వనరుల జీఎం(హెచ్ఆర్‌డీ)గా వెంకట రమణ రెడ్డి చేసిన అభినందనీయమని మందమర్రి జీఎం రాధా క్రిష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో వెంకట రమణ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. త్వరలోనే ఆయన ఉద్యోగ విరమణ పొందబోతున్నారని, సింగరేణిలో ఉన్నంత కాల ఆయన అందించిన సేవలు అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు ఈఎం విజయ ప్రసాద్, కెకె ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఐఈడీ ఎస్ఈ కిరణ్, అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారులకు పీఆర్పీ వచ్చేనా..?

● ఆందోళన చేసినా చర్యలు శూన్యం

మందమర్రిటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని ఆరు జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థలో పని చేస్తున్నటువంటి అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) ఇంకా అందలేదు. చెల్లింపు లేక మూడేళ్లు కావస్తోంది. గత 2023 నుంచి 25 వరకు మూడు పీఆర్పీ చెల్లింపు రాకపోవడంతో అధికారులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. సంస్థలో ఒకవైపు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం ఉద్యోగులతో పాటు నిరంతరం పాటుపడుతున్న పీఆర్పీ కోసం సంవత్సరాల పాటు కాలయాపన చేయడంపై గత కొద్ది రోజులుగా సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించారు. స్పష్టమైన హామీ రావడంతో పీఆర్పీ కోసం వేచి చూస్తున్నారు. కోలిండియాలోఇప్పటికే 2023-24 రెండు సంవత్సరాల పీఆర్పీని అక్కడ అధికారులకు చెల్లించారు. ఇంత వరకు ఇక్కడ చెల్లింపు సంబంధించి ఎటువంటి సమాచారం లేకపోవడంతో నిరుత్సాహ పడుతున్నారు. సింగరేణి వ్యాప్తంగా 2,500 మంది అధికారులు ఉన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఫైలు కూడా ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి వద్ద కూడ ఈ ఫైలు కదలికి వచ్చినట్లు తెలుస్తోంది. దీనికి ఆమోద ముద్ర లభిస్తే చెల్లింపు జరుగుతుందని చెబుతున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థకు 78 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ధేశించింది. దీనికి సంబంధించి ప్రణాళికలను కూడా సిద్ధం చేసింది. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఏడు నెలలు కావస్తోంది. ఈలోపు అధికారులకు సంబంధించిన పీఆర్పీని 2023కు సంబంధించినదైన చెల్లింలచాలని కోరుతున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సింగరేణి అధికారులు(ఫైల్)

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

మందమర్రిటౌన్, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): సంస్త అభివృద్ది కోసం పాటుపడుతున్న ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మందమర్రి జీఎం రాధాక్రిష్ణ తెలిపారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ గనుల, డిపార్ట్‌మెంట్ల వారీగా విరమణ పొందిన ఉద్యోగుల హెల్త్‌కార్డులు అందేలా చూడాలన్నారు. క్యాక్రమంలో పీఎం శ్యాంసుందర్, ఐఈడీ ఎస్ఈ కిరణ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల పనివేళల మార్పు సరికాదు

మందమర్రిటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని సివిల్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్పును నిరసిస్తూ శుక్రవారం కాంట్రాక్టు కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పనివేళల మార్పు పూర్తిగా కాంట్రాక్టు కార్మికులపై పనిభారం మోపడమేనని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పనిచేసే సమయాన్ని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎలా మారుస్తారని ప్రశ్నించారు. అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మార్పులు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికే సరైన వేతనాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతుంటే ఇలా పనివేళల మార్పు చేయడం దారుణమని చెప్పారు. విరమించు కోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటేష్, సతీష్, సతీష్‌సదానందం, శ్రీనివాస్, శివకుమార్, తిరుపతి, రాజన్న, సతీష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం, కారు ఢీ యువకుడి మృతి

వెల్గటూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి):: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి శివారులో శుక్ర వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టగా ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం శాంతాపూర్‌కు చెందిన బెక్కం సతీష్ (35) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై లక్షెట్టిపేట వైపు వెళ్లుతున్నాడు. అదే సమయంలో ఏపీ 25 హెచ్ 2255 నంబరు గల కారు ఎదురుగా వేగంగా వచ్చి బైకును ఢీకొట్టింది. ఈ సంఘటనలో సతీష్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

లింగాపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళా సమాలను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ రవిందర్‌రావు ఐకేపీ ఏపీఎం హనవతే సూర్యాకాంత్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మహిళా సమాఖ్య కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు సంఘాలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా బలపడేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుశీలాబాయి. మండల సీసీలు ప్రదీప్, మీన, గనూస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



విద్యావనరుల కేంద్రం వద్ద వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

భీమిని, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే వేతనాల విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం డిమాండ్ చేశారు. శుక్రవారం భీమిని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రతీ కార్మికురాలికి రూ. 10 వేలు వేతనంతో పాటూ ప్రతీ విద్యార్థికి రూ. 20 మెనూ చార్జీ పెంచాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దింటి లక్ష్మీ, చిట్ల సుశీల, ఆదే వసంత, బోర రాంబాయి, ఆకుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్లపై
ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు


నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

హాజీపూర్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం దళితుల ఆత్మ గౌరవ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతినిధి బృందం ఎస్సీ, ఎస్టీ కమిషన్ అధికారులను కలిసి పలు ముఖ్యమైన డిమాండ్లను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. మాదిగ వర్గీకరణలో ఆలస్యం జరగడం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో ప్రారంభించిన సంక్షేమ పథకాల అమలులో వివక్ష జరుగుతున్నదని మందక్రిష్ణ మాదిగ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మాదిగ వర్గీకరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, ఈ అంశాన్ని పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చించాలంటూ విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మదిగ వర్గీకరణకు సంబంధించిన సవరణలు చేసి, అమలు చేయాలని కోరారు. గతంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మాదిగ వర్గీకరణ సాధ్యమని గుర్తు చేశారు. ప్రతినిధి బృందంలో అంజయ్య, సంజయ్, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు విభేదాలు లేకుండా ముందుకు సాగాలి
ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్‌కుమార్


ఏఐసీసీ అబ్జర్వర్‌ను సన్మానిస్తున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

జైపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంతో ముందుకు పోవాలని ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో చెన్నూరు నియోజకవర్గ కార్యకర్తల ముఖ్య సమావేశంలో మంత్రి వివేక్‌వెంకటస్వామితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. అనంతరం మంత్రి ఏఐసీసీ అబ్జర్వర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్లు అనిల్ కుమార్, శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

అందరి అభిప్రాయం మేరకే డీసీసీ ఎంపిక

బెల్లంపల్లి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): అందరి అభిప్రాయం మేరకే పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తులకే డీసీసీలుగా అవకాశం కల్పిస్తామని ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆర్‌పీ గార్డెన్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. డీసీసీ అధ్యక్ష పదువులపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌తోపాటు నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

నిందితుడిపై కేసు నమోదు చేయాలి

మందమర్రిటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు చప్పిడి శ్రీనివాస్ , చిలుముల రాజ్‌కుమార్, రాంశ్రీనివాస్ మాదిగలు పాల్గొన్నారు.

●బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు ఎంఆర్‌పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఎమ్మార్పీఎస్ నాయకుడు జీడి సారంగం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బంద్‌లో పాల్గొంటామన్నారు.

పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

జైపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు, యువకులు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సెయింట్‌మేరీ స్కూల్ ప్రిన్సిపల్ ఆశ్లీన్ పేర్కొన్నారు. శుక్రవారం టేకుమట్ల గ్రామంలో తల్లిదండ్రులతో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలపై చదువు భారం మోపకుండా వారి అలవాట్లను పరిశీలిస్తూ ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడిన విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై అనారోగ్యాలకు గురవడంతో పాటు హంతకులుగా తయారవుతున్నారన్నారు. మాజీ సర్పంచు గోనె నరసయ్య, గోనె సుమలత, మహిళలు, ఆశాకిరణ్, సెయింట్‌మేరీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ లర్నింగ్‌పై శిక్షణ

లక్షెట్టిపేట, అక్టోబరు, 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల ఉపాధ్యాయులకు శుక్రవారం డిజిటల్ లర్నింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ శైలజ మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ లర్నింగ్ కూడా చాలా ముఖ్యం అన్నారు. ప్రతీ విద్యార్థికి తప్పకుండా డిజిటల్ లర్నింగ్‌లోని నైపుణ్యాలు ఇప్పటి నుండే తెలుసుకునేందుకు వీలుగా సాంఘీక శాస్త్రం, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఆ అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. డిజిటల్ లర్నింగ్ తెలుసుకోవడం వల్ల విద్యార్థులకు వర్తమాన సమాజంలో ఎంతగానో ఉపయోగపడుతాయని అంతే కాకుండా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు తెలిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో కోర్సు డైరెకర్ వామనమూర్తి, విద్యాశాఖ కోఆర్డినేటర్లు భగత్‌కుమార్, సత్యనారాయణ, విజయలక్ష్మీతో పాటు సీఆర్‌పిలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

అభివృద్ధికి దూరంగా.. గిరిజన గ్రామాలు



గడ్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

- మండలానికి రావాలంటే జిల్లా కేంద్రం దాటాల్సిందే
- కొత్త మండలాలతో పెరిగిన దూరభారం

హాజీపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : హాజీపూర్ మండల పరిధిలోని నాగారం, చిన్న గోపాల్‌పూర్, ర్యాలీ గడ్‌పూర్ అనే గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడదురంలో ఉంటున్నాయి. ఈ గిరిజన గ్రామాలకు విచిత్రంగా జిల్లా కేంద్రం కంటే మండల కేంద్రం దూరంగా వుంది. ఇక్కడి ప్రజలు మండల కేంద్రం హాజీపూర్ వెళ్లాలంటే 40 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సిందే. అదే జిల్లా కేంద్రం మాత్రం 20 కిలోమీటర్ల దూరంలో ఉంది.

జిల్లా కేంద్రం మంచిర్యాలను దాటుకుని మండలకేంద్రం అయిన హాజీపూర్‌కు వెళ్లాల్సి ఉంది. ఈ నాలుగు గ్రామాల్లో 2 వేల మంది ఓటర్లు 3500 వరకు జనాభా ఉండగా అందులో 70 శాతం మంది గిరిజనులు ఉన్నారు. వీరు వ్యవసాయం, అడవి ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ గ్రామాల్లోని విద్యార్థులు కళాశాల చదువుల కోసం జిల్లా కేంద్రం మంచిర్యాల రావాల్సిందే. సరైన రవాణా సౌకర్యం ఉండదు. ఒకే బస్సు రోజుకు రెండు ట్రిప్పులు మాత్రమే. గుట్టలు ఘాట్ రోడ్ ఉండడం వలన ప్రైవేటు వాహనాల రాకపోకలు కూడా తక్కువే.

కొత్త మండలాల ఏర్పాటుతో ఇబ్బందులు..

2017లో దసరా సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కొత్త జిల్లాల ఏర్పాటుతో అంతకు ముందు మంచిర్యాల మండల పరిధిలో ఉన్న ఈ గ్రామాలు కొత్తగా ఏర్పాటు అయిన హాజీపూర్‌లో కలిపారు. మంచిర్యాల మండల కేంద్రం ఈ గ్రామాలకు 20 కిలోమీటర్ల దూరంలో ఉండేది. అప్పుడు రెవెన్యూ పనులైనా మరే ఇతర పనులైనా మంచిర్యాల వచ్చి చేసుకునేవారు. కానీ ఇప్పుడు మండలకేంద్రం హాజీపూర్ కావడంతో దూరభారం పెరిగింది.

మండల కార్యాలయాలకు వెళ్లాలంటే 40 కిలో మీటర్లు ప్రయాణించాల్సింది. విద్యార్థులు, రైతులు వారికి కావాల్సిన సర్టిఫికెట్‌లు పొందాలంటే మండలానికి వెళ్లలేక దళారులకు బ్రోకర్లను ఆశ్రయిస్తున్నారు. గిరిజన విద్యార్థులు విద్య ను అభ్యసిస్తున్న పాఠశాలలో ఏం జరుగుతుంది అనేది బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండడం వలన తెలియడం లేదు. ఇక్కడ సెల్ ఫోన్ సిగ్నల్ కూడా తక్కువ ఇటీవలే జియో టవర్ ఏర్పాటు చేశారు. రైతుబంధు పథకం వచ్చిన సందర్భంలో భూమి వివరాలు నమోదు సమయంలో ఆ గ్రామాల ప్రజలు మండల తహసీల్దార్ కార్యాలయానికి రావడానికి నానా ఇబ్బందులు పడ్డారు. ఇలా విద్యార్థులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అయితే ఈ నాలుగు గ్రామాల నుంచి మండల కేంద్రానికి దూరభారం తగ్గాలంటే గుట్టల మధ్య నుంచి టికనపల్లి గ్రామం నుంచి హాజీపూర్ వరకు రోడ్ వేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఈ గ్రామాల ప్రజలు ఎడ్ల బండ్ల ద్వారా మండల కేంద్రానికి వస్తున్నారు పూర్వపు రోజుల్లో హాజీపూర్ నుంచి ర్యాలీ, గడ్‌పూర్ గ్రామాలకు ఈ గుట్టల మధ్య నుంచే ఎడ్ల బండ్ల ద్వారా రాకపోకలు సాగేవి. అయితే ఈ రహదారి నిర్మాణం ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా ఇక్కడి ప్రజలు కోరుతున్నప్పటికీ పాలకులు మాత్రం ఆ రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు.

మండల కేంద్రం ఏర్పాటైన కొత్తలో ఎన్నికల సమయంలో నాయకులు ఈ గ్రామాల నుంచి టీకనపల్లి మీదుగా మండల కేంద్రం వరకు రహదారి వేయిస్తామని వాగ్దానాలు చేశారు. కానీ ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ గ్రామాల పరిస్థితిని గుర్తించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కరించాలి: గౌడే శ్రవణ్ కుమార్



మా గ్రామం నుంచి మండలకేంద్రం పోవాలంటే జిల్లా కేంద్రం దాటుకుని 40 కిలోమీటర్లు పోవాల్సి వస్తుంది. దూరభారంతో వెళ్లలేక దళారులను ఆశ్రయిస్తున్నాం. పిల్లల సర్టిఫికెట్లు కావాలంటే రెండు మూడు రోజులు తిరగాల్సి వస్తుంది. ఆ సమయంలో మం డల కేంద్రంలోని బంధువుల ఇండ్లలోనే ఒకటి రెండు రోజులు ఉండి చేసుకోవాల్సిన పరిస్థితి. పాలకులు, అధికారులు స్పందించి దూరభారం తగ్గే రోడ్ నిర్మించాలని కోరుతున్న.

సంక్షిప్త సమాచారం

నెన్నెల : తపాలా శాఖ అందిస్తున్న బీమా పథకాల గూర్చి ఆవడం బ్రాంచీ పోస్టమాస్టర్ శ్రీనివాస్ శుక్రవారం గంగారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తక్కువ మొత్తంలో ప్రీమియం చెల్లించి రూ. 10 లక్షల నుంచి 15 లక్షల వరకు బీమా పొందవచ్చని చెప్పారు. రూ. 549 నుంచి రూ. 799 వరకు వివిధ కంపెనీల పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు.

కాసిపేట : ప్రజలందరు ఐకమత్యంగా ఉండి శాంతి మార్గంలో నడవాలని సోమగూడెం కల్వరి మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ అన్నారు. గురువారం రాత్రి 50 రోజుల ఉపవాస దీక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ శాంతి కోసం ఉపవాస దీక్షలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎటువంటి బేషాలు లేకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని సిస్టర్ షారోన్ అన్నారు. మాజీ మంత్రి వేణుగోపాలచారి హాజరై మాట్లాడారు.

శ్రీరాంపూర్ : గుండెపోటు వచ్చిన వ్యక్తులకు సీపీఆర్ విధానంతో ప్రాణదానం చేయవచ్చని నస్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్ అన్నారు. శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు సీపీఆర్, బీఎల్ఎస్ విధానాలపై అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ నావ్‌దేవ్, వైద్య సిబ్బంది సంపత్, లక్ష్మణ్, 108 పైలట్లు దేవయ్య, అరవింద్, శ్రీరాంపూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపైన దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై దేశ ద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దాడిని నిరసిస్తూ తహసీల్దార్ రోహత్‌దేశపాండేకు వినతిపత్రాన్ని సమర్పించారు.

మందమర్రిరూరల్: సుప్రీంకోర్టుచీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి హేయమైందని, దాడి చేసిన నిందితున్ని శిక్షించాలని ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జీ జీడి సారంగం పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు.

తాండూర్ : ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు.

జైపూర్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు.

కాసిపేట : మండలంలోని ధర్మారావుపేటలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 980 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి సరిత తెలిపారు. పశువులన్నింటికీ ఈ టీకాలను వేయించాలని సూచించారు. సిబ్బంది సంతోష్, శ్యామ్, రవీందర్, నారాయణ, శ్రీనివాస్, సందీప్ పాల్గొన్నారు.

కాసిపేట : కొమురంభీం 85వ వర్ధంతిని శుక్రవారం మండలంలోని సాలెగూడెంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

మందమర్రిటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 364 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని దీన్ని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలని జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డు డైరెక్టర్ వడ్లూరి శ్రీనివాస్ శుక్రవారం బీఎస్పీ నాయకులు వినతి పత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఈ భూమికి సంబంధించి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. నాయకులు నాగుల కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి వితరణ

భీమిని, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తగూడెం (కే) గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి తన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్వంత ఖర్చులతో టై, బెల్టు, ఐడీ కార్డులను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. మండల విద్యాధికారి వెంకటస్వామి, ఎంఆర్‌పీ శ్రీధర్ పాల్గొన్నారు.

రేషన్ నో స్టాక్....!

(5వ పేజీ తరువాయి)

ఈ పరిస్థితులు తలెత్తేవి కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కారణంగానే తరుచుగా ఎంఎల్ఎస్ పాయింట్లలో బియ్యం నిల్వలు ఉండటం లేదని తెలుస్తోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి అధికారులు ఇతర జిల్లాల నుంచి స్టాక్ తెప్పిస్తున్నప్పటికీ లబ్ధిదారులకు సరిపడా రాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

పోర్టబిలిటీ సిస్టంతో ఇబ్బందులు...



చౌకధరల దుకాణాలకు ఓ వైపు సక్రమంగా రేషన్ బియ్యం సరఫరా కాకపోగా, మరోవైపు పోర్టబిలిటీ సిస్టంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పోర్టబిలిటీ సిస్టం అమల్లోకి రావడంతో ఒక రేషన్ షాపునకు చెందిన లబ్ధిదారు, రాష్ట్రంలోని మరో షాపులో ఎక్కడైనా బియ్యం తీసుకునే వెసులుబాటు ఉంది. జిల్లాలోని అన్ని రేషన్ షాపుల్లో పోర్టబిలిటీ విధానం ద్వారా ప్రతీనెల సగటున 50 క్వింటాళ్ల వరకు డీలర్లు బియ్యం పోస్తున్నారు. అక్టోబరులోనూ వచ్చిన నెల స్టాక్ నుంచి వివిధ షాపుల్లో పోర్టబిలిటీ సిస్టం ద్వారా బయటి వారికి బియ్యం పంపిణీ జరిగింది. సకాలంలో స్టాకు వస్తుందనే నమ్మకంతో డీలర్లు పోర్టబిలిటీ వారిని కాద నలేకపోయారు. ఇప్పుడు షాపులకు బియ్యం పంపిణీ జరుగకపోవడంతో ఆయా షాపుల పరిధిలోని అసలు లబ్ధిదారులకు ఇవ్వడానికి స్టాక్ లేకుండా పోయింది. ఇదిలా ఉండగా, పోర్టబిలిటీ సిస్టంలో రైస్ పంపిణీ చేసిన డీలర్లు ప్రతి నెల 7వ తేదీలోగా సరఫరా చేసిన సరుకు సరిపడా రిక్వెస్ట్ పెట్టాలి. అప్పుడే బయటకు వెళ్లిన స్టాకు స్థానంలో కొత్త స్టాకు సరఫరా అవుతుంది. డీలర్లు రిక్వెస్ట్ పెట్టినప్పటికీ సకాలంలో కోటా విడుదల కాకపోతే అసలు లబ్దిదారులకు మొండి చేయి చూపాల్సి ఉంటుంది. ప్రస్తుతం జిల్లాలో ఇదే పరిస్థితి నెలకొంది. పోర్టబిలిటీ సిస్టం ద్వారా పొరుగు వారికి బియ్యం పంపిణీ చేయగా, స్టాకు రాకపోవడంతో అసలు కార్డు దారులకు సరుకు పంపిణీ చేయలేకపోయారు. దీంతో లబ్ధిదారుల నుంచి చీవాట్లు పడక తప్పడం లేదని డీలర్లు ఆవేదన చెందుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది

దండేపల్లి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తోందని మాజీ నీటి సంఘం చైర్మన్, మాజీ ఉప సర్పంచు ముద్దసాని తిరుపతి అన్నారు శుక్రవారం దండేపల్లి మండలం కోర్విచెల్మలో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు స్వామి, కారుకూరి మల్లేష్, శంకర్, రాకేష్, మల్లేష్ పాల్గొన్నారు.

బాల్య మిత్రుల ఔదార్యం

హాజీపూర్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి బాల్య మిత్రులు ఆర్థికంగా అండగా నిలిచి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ముల్కల్ల గ్రామానికి చెందిన మంతెన శ్రీనివాస్ 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మంచిర్యాల బాయ్స్ హై స్కూల్ 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి, రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. మిత్రబృందం శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : నేడు జరిగే రాష్ట్ర బంద్‌లో భాగంగా జిల్లాలో స్వతంత్రంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని సీపీఎం, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు హాలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి గవర్నర్‌కు, రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వానికి పంపించి 6 నెలలు గడుస్తున్నా బీసీ రిజర్వేషన్‌కు చట్ట బద్దత కల్పించని బీజేపీ మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రిజర్వేషన్‌లను మొదట అడ్డుకుంది బీజేపీ ప్రభుత్వం అయితే చిత్తశుద్ధితో పనిచేయకుండా ఉంది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. బంద్‌లో భాగంగా స్వతంత్రంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, వ్యాపారులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సంకె రవి, లాల్‌కుమార్, జాడి దేవ రాజ్, గోమాస ప్రకాష్, రంజిత్‌కుమార్, పాయిరాల రాములు, మల్లన్న, తిరుపతిరెడ్డి, పోశన్న పాల్గొన్నారు.

నేడు జరిగే బంద్‌లో వ్యాపారులు, విద్యాసంస్థలు, ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. నాయకులు రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని బందు చేపడుతున్న నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించాలని బీసీ సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఈసమావేశంలో సువర్ణ, శ్రీనివాస్, శంకర్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

తాండూర్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సీపీఐ పూర్తి మద్దతు తెలుపుతుందని సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌లు కాకుండా కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లపై ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకపోవడం బీజేపీ కుట్రలో భాగమేనని తెలిపారు. రిజర్వేషన్‌ల అమలు పై హైకోర్టు స్టే విధించడం విచారకమన్నారు. వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు.

దండేపల్లి : రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ బంద్ విజయవంతం చేయాలని మున్నూర్‌కాపు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం దండేపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అగ్రవర్ణల కుట్రలో భాగంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు స్టే ఇవ్వడం దారుణమన్నారు. సుప్రీం కోర్టులో సవాల్ చేస్తే అక్కడ కూడా కొట్టివేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం బీసీలకు 41 శాతం రిజర్వేషనస్ ఇస్తామని తీర్మానం చేసి గవర్నర్ పంపి నెలలు గడుస్తున్న స్పందన లేదన్నారు. బీసీ సబ్బండ వర్గాలు ఐక్యంగా ఉండి 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధించే వరకు పోరాటం చేద్దామన్నారు. శనివారం బీసీ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాస్, కోశాధికారి జాబు సురుగులజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అవార్డు అందుకున్న తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్


అవార్డు అందుకుంటున్న అబ్దుల్ అజీజ్

మందమర్రిటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మందమర్రికి చెందిన తవ క్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం అవార్డును అందుకున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమం నిర్వహించగా అబ్దుల్ అజీజ్ అవార్డు అందుకున్నారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తు న్నందున ఆయనకు అవార్డు వచ్చింది. అజీజ్ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు స్థాపించి విద్యాప్తికి కృషి చేసినందున ఈ అవార్డు అందించారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ చేతుల మీదుగా అందుకు న్నారు. దీంతో గురువారం అబ్దుల్ అజీజ్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

పిల్లల ఎదుగుదలకు పోషకాహారం అందించాలి

నెన్నెల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పిల్లల సంపూర్ణమైన ఎదుగు దల కోసం వారికి పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలని సీసీ బొమ్మెన సత్యనారాయణగౌడ్ అన్నారు. పోషకాహారం లభించకపోవడంతో చాలా మంది పిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. బలహీనమైన పిల్లలను గుర్తించి వారిని ఎస్‌హెచ్‌జీలు దత్తత తీసుకునే కార్యక్రమాన్ని శుక్రవారం కుశ్నపల్లిలో నిర్వహించారు. పోష్టికాహార లోపంతో బాధపడుతున్న ఎర్ర ఆరాధ్య అనే బాలికను గ్రామైక్య సంఘం తరపున దత్తత తీసుకున్నారు. సంఘ సభ్యులు తలా కొన్ని నిత్యవసర వస్తువులను పోగేసి ఆరాధ్య తల్లికి అందజేశారు. ప్రతి నెలా సరుకులు అందజేయాలని సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సమ్మయ్య, ఏఎస్ఎం పద్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని పూజలు

దండేపల్లి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యదేవుడి ఆలయంలో శక్రువారం వేదపండితులు, ఆలయ అర్చకుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలను చేశారు.

- పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పెంపునకు విద్యాశాఖ సన్నద్ధం
- ఇప్పటికే మొదలైన ప్రత్యేక తరగతులు
- విద్యార్థుల అభ్యాసన మెరుగునకు వారాంతపు పరీక్షలు
- జిల్లాలో 77 ఉన్నత పాఠశాలలు, 3,598 మంది విద్యార్థులు

పది లక్ష్యం.. వంద శాతం



చింతలమానేపల్లి ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో వరుసగా మూడేళ్లు చివరి మూడు స్థానాలకు పరిమితమైన జిల్లాను మెరుగుపరిచేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణతో సిద్ధమైంది. శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పది రోజులుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతులు జనవరి 9వరకు కొనసాగనున్నాయి.

చింతలమానేపల్లి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించే దిశగా విద్యాశాఖ ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టింది. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా వెనుకబడిన విద్యార్థులు వారి ర్యాంకులను మెరుగుపర్చుకోవడం కోసం చర్యలు చేపట్టింది. ఈ నెల 8 నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మొత్తం 77 ఉన్నాయి. విద్యార్థులు 3,598మంది పదోతరగతి చదువుతు న్నారు.

● అభ్యాస దీపికలు..

ప్రత్యేక తరగతులతో పాటు అభ్యాస దీపికల తయారీ బోధకులతో టెలీ కాన్ఫరెన్స్, వెబ్ కాన్ఫరెన్స్ విద్యార్థుల దత్తత, నిరంతర పర్యవేక్షణ వంటి చర్యలు తీసుకోనున్నారు. ఈసారి మరింత పకడ్బందీగా కార్యాచరణ రూపొందించారు. ఎప్పుడూ లేని విధం గా అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి ఇన్‌చార్జి డీఈవో గా బాధ్యతలు అప్పగించారు. దీంతో విద్యావ్యవస్థ పట్ల కింది స్థాయి అధికారులు సైతం పకడ్బందీగా పని చేసేందుకు అవకాశం ఉంది. దీంతో జిల్లాలోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వ హించి జిల్లాలో ఉన్నత ఫలితాలు రాబట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. పకడ్బందీగా ఈ కార్యాచర్యణను అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

రోజూ సాయంత్రం 4.15 గంటల నుండి 5.15 గంటల వరకు అదనంగా గంట పాటు రోజుకె సబ్జెక్టు చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వచ్చే జనవరి 9 వరకు ఈ ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. ఆలోగా సిలబస్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

● ఒక్కో పాఠ్యాంశంపై..

ప్రతీ వారం ఒక్కో పాఠ్యాంశంపై పరీక్షలు నిర్వహించి ప్రతిభను అంచన వేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నారు. జనవరి 10వ తేది వరకు యథాథతంగా 4.15 గంటల నుండి 5.15 వరకు కొనసాగుతాయి. ప్రత్యేక తరగతుల్లో భాగంగా ఏ రోజున సబ్జెక్టు బోధించాలన్న విష యంలో స్పష్టమైన షెడ్యూల్‌ను విద్యాశాఖ అధి కారులు ఇచ్చారు. పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దే శ్యంతో ఎంసీఈఆర్‌టీ రూపొందించిన వాటితో పాటు భాష నిపుణులతో తయారు చేయించిన అభ్యాస దీపికలతో విద్యార్థులను సన్నద్ధం చేయనున్నారు. ప్రతీ పాఠశాలలో వారానికి ఒకసారి ప్రత్యేక తరగ తులపై సమీక్ష జరుగుతోంది. ప్రతీ సబ్జెక్టులో ఆయా పాఠ్యాంశాలపై వారాంతంలో విద్యార్థులకు క్విజ్ టెస్టులు నిర్వహిస్తారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్ వంటి సబ్జెక్టుల్లో విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కట్టుగా పని చేస్తారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం..

- జయరాజు, చింతలమానేపల్లి ఎంఈవో



పది పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటి నుంచేప్రత్యేక తరగతులు కార్యాచరణను అమలు చేస్తున్నాం. ఈ నెల 8 నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాం. చదువులో వెనుక బడిన విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి చర్యలు



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధి లోని గిరిజనుల సమగ్రాభివృద్ధికి గిరిజన గ్రామాల విజన్-2030 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. న్యూఢిల్లీలో శుక్రవారం గిరిజన అధికారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరై మాట్లాడారు. గిరిజన గ్రామాల విజన్-2030లో భాగంగా గిరిజనులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు చేరువ చేసేందుకు సమగ్ర అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లింబుగూడ ప్రాంతంలో అందిస్తున్న సేవలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాంకిడి మండలం కిర్డి గ్రామ పంచాయతీ పరిధిలోని లింబుగూడలో గిరిజనుల అభివృద్ధికి బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జైనూరు ఏటీడీవో శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ రంజిత్ పాల్గొన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

సిర్పూర్(యు), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రభుత్వ మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుమ్ర భీంరావు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఎడాది మండలంలోని ఆదివాసీ రైతులు అధిక విస్తీర్ణంలో మక్కపంట సాగు చే శారని అన్నారు. మక్కల సాగులో ఇతర పంటలతో పోల్చుకుంటే పెట్టుబడి తక్కువ ఉంటుందని అన్నారు. అందువల్లే రైతులు మక్కల సాగు వైపు చూపారన్నారు.అధిక వర్షాల కారణంగా మక్కల దిగుబడి అంతంత మాత్రంగానే వచ్చిందన్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలుకు 2,400 రూపాయిల చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తామని ప్రకటించిందన్నారు. మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడకపోవడంతో ఆదివాసీ రైతులు నష్టపోతున్నారని అన్నారు. వ్యాపారులు ఆదివాసీల నుంచి క్వింటాలకు 15 వందల నుంచి 18 వందలకు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో పేద రైతులు తీవ్ర నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల హాజరుపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి

ఆసిఫాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందరంలో కెరమెరి, జైనూరు, సిర్పూర్ (యూ), లింగాపూర్, తిర్యాణి జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపా . ధ్యాయులు తమ పాఠశాల సముదాయం పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులు హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల గైర్హాజరుపై ఉపాధ్యాయులతో సమీక్షించాలని చెప్పారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా నమోదు అవుతున్నదని చెప్పారు. ఆయా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని క్రమం తప్పకుండా విద్యా ర్థులు పాఠశాలలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని, పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని చెప్పారు. వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలన్నారు. ఈ ఏడాది పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వ యకర్త అబిద్ అలీ, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి



ఆసిఫాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి చేసిన రాజేష్ కిశోర్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల జెండాతో నిరసన తెలిపి డీటీ పోచన్నకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, నరేష్, జయరాజ్, నాగరాజు, కిరణ్, రాజలింగు, హరీష్, నర్సయ్య, సుదర్శణ్, శ్రీనివాస్, తే, భీమయ్య, బాపయ్య, తిరుపతి, సంపత్, బుచ్చయ్య, మహష్, సమ్మయ్య పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం కౌటాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సత్తన్న, విఠల్, రాజేష్, విఠల్‌గౌడ్, మానిక్‌రావు, సుదర్శణ్, శంకర్, రమేష్, సత్తయ్య, విజయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు మవాలె దత్త కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం తహసీల్దార్ ఆడ బీర్షావ్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం బెజ్జూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాడికి పాల్పడని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం, జనార్దన్, వెంకట్, లలిత, నవీన్, శంకర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

దహెగాం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): చిన్నరాస్పెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం 180 మంది విద్యార్థులకు ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు టై, బెల్టు, ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి లింగారావు, మౌనికలు జర్మనీలో స్థిరపడడంతో దంపతులు వారి పెద్ద కూతురు సుదీక్ష జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టు, ఐడీకార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

వాంకిడి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఆయుష్ యోగా శిక్షకుడు దొడ్డాజీ తెలిపారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించి యోగా శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, మూడో రోజుల పాటు నేర్పించిన అసనాలను విద్యార్థులు పాటించాలని సూచించారు.

డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు




చరణ్ దరఖాస్తును పరిశీలిస్తున్న ఏఐసీసీ పరిశీలకులు

ఆసిఫాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ పార్టీ మండల అధ్యక్షులు మసాదే చరణ్ శుక్రవారం దరఖాస్తు చేశారు. ఇటీవల టీపీసీసీ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల నియమానికి కసరత్తు ప్రారంభించగా దరఖా స్తులను స్వీకరిస్తోంది. దీంతో అధ్యక్ష పదవికి ఆశవాహులు దరఖాస్తు అందజేస్తున్నారు. దీంతో ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చరణ్ తన దరఖాస్తును ఏఐసీసీ పరిశీలకులు నరేష్‌కుమార్‌కు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం కలెక్టరేట్‌లోని విద్యాశాఖ జిల్లా సూపరింటెండెంట్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి ఎత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు కృష్ణమాచారి, మధ్యాహ్న భోజన కార్మికులు రూప, అనిత, రమాదేవి, అంజలి, చుక్కమ్మ, అంజనబాయి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి



మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న క్రీడాకారులు

సిర్పూర్(యు), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలని జిల్లా క్రీడా అధికారి మడావి శేకు అన్నారు.కోహినూర్ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం జైనూర్ డివిజన్ క్రీడా ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాలను జిల్లా క్రీడా అధికారి మడావి శేకు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేశారు. కార్యక్రమంలో జైనూర్ డివిజన్ ప్రధానోపాధ్యాయులు పార్వతి, అనిత, భీంరావు, రాంబాయి, నాందేవ్, రాంచందర్, ఫిజికల్ డైరెక్టర్లు బిక్కు,వినోద్, చొక్కరావు, వెంకటేశ్వర్‌రావు, వనిత, అరవింద్, సుందర్ జల్పత్, గోకుల్, ఈశ్వర్, నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

తేనె శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన డీపీఎం

వాంకిడి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తేనె శుద్ధి, దాల్‌మిల్ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యశోద పరిశీలించారు. తేనె సేకరణ శుద్ధి చేస్తున్న విధానాన్ని ఐకేపీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మూత పడి ఉన్న దాల్‌మిల్ కేంద్రాన్ని తిరిగి తెరిచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

గిరిజనులకు అన్యాయం చేయడం సరికాదు

తిర్యాణి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తిర్యాణిలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 15 పడకలకు కుదించి గిరిజనులకు అన్యాయం చేయడం సరికాదని బీజేపీ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆసుపత్రి ముందు బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన తిర్యాణిలో 90 శాతం గిరిజనులే ఉంటారని అన్నారు. ఇప్పుడిప్పుడే మారు మూల ప్రాంతాల్లో నివసించే గిరిజనులు ఆసుపత్రికి రావడం ప్రారంబించారని చెప్పారు. గిరిజనులకు సేవలందించేందుకు ప్రభుత్వం మరిన్ని పరికరాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాల్సింది పోయి కుదించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌గౌడ్, తిరుపతి, సీతారాం, భాస్కర్, అరుణ్, బారిక్‌రావు, శంకర్, కుమార్, భీంరావు, విజేయ్, దౌలత్‌రావు తదిరులు పాల్గొన్నారు.

బుద్దిస్ట్ పర్సనల్ లా కోసం ఉద్యమించాలి



మాట్లాడుతున్నజాతీయ కార్యదర్శి మధు బావల్కార్

వాంకిడి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బుద్దిస్ పర్సల్ లా కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని భారతీయ బుద్ధిస్ట్ పర్సనల్ లా జాతీయ కార్యదర్శి మధు బావల్కార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం వాంకిడి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ బౌద్ధులకు పర్సనల్ లా కోసం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌పై వెంటనే తీర్పు వెల్లడించాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్రంలో చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దులోని వాంకిడి మండలం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 25, 26 తేదీల్లో నాగ్‌పూర్ పట్టణంలోని కామ్టీలోని కబీర్‌దాస్ గ్రంథాలయంలో జాతీయ స్థాయి సమావేశం నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. దీని కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకో వాలన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్, సభ్యులు దుర్గాజీ, విజయ్, జయరాం, శ్యాంరావు, రాజేశ్వర్, పాండుజీ, విఠల్, రమేష్, మనోజ్, దీపక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి

కెరమెరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. కెరమెరి మండల కేంద్రంలోని వివిధ ఆశ్రమ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రమోషన్లు చేపట్టాలని, పండిత్, పీఈటీ అప్డేషన్ వెంకటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అరకొర వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని, టైం స్కేల్ వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం వీరికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ పాటుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకుడు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 43 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ చలో రాజ్‌భవన్ సందర్భంగా సీపీఎం నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం సీపీఎం నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం తీసుకు వచ్చిన జీవో 9ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతిస్తుంటే మరి ఇప్పుడు ఈ రిజర్వేషన్‌ను ఎవరు అడ్డుకుంటు న్నారో ప్రజలు, బీసీలు ఆలోచించాలన్నారు. బీసీ రిజర్వేషన్ అమలుకై శుక్రవారం శాంతియుతంగా చలో రాజ్‌భవన్ నిర్వహిస్తుంటే నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని చెప్పారు. చాలా మంది నా యకులకు దెబ్బలు తగిలాయని ఇది చాలా దారుణమన్నారు. శుక్రవారం నిర్వహించే రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, దినకర్, కార్తీక్, రాజేందర్, కృష్ణమాచారి, నికల్, ప్రశాంత్, పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం సిర్పూరు కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌ను అమలు పర్చడం లేదన్నారు. 9వ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో ఆమోదం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాడి మల్లయ్య, రవి, చంద్రగిరి రాజన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.